# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
నారాయణపేట

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
MAHABUBNAGAR NARAYANPET
పేజీలు : 12 PAGES





ఇంటింటా దీపాలు.. లోగిళ్లలో ప్రమిదల వెలుగులు.. వీధుల్లో పటాకుల మోతలు.. ఇదే కదా దీపావళి.. ఇలా చిన్న, పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా జరుపుకొనే వెలుగు జిలుగుల వేడుక. హిందువుల పవిత్ర పండుగల్లో ఒకటైన ఈ పర్వదినాన్ని ఆదివారం ప్రజలు సంబురంగా నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది అశ్వయుజ అమావాస్య రోజున నరక చతుర్ధశిని నిర్వహిస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించే పండుగ కోసం ఉమ్మడి జిల్లా సిద్ధమైంది. ధన త్రయోదశి, లక్ష్మీపూజకు ఎంతో ప్రత్యేకం. బహురూపాల్లో దీపాంతలు లభ్యమవుతున్నాయి. క్రాకర్స్ విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అయితే పటాకులు కాల్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.

- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/ వనపర్తి టౌన్, నవంబర్ 11

వివరాలు 6లో..

# దివ్వెల దీపావళి

- నేడు ఇంటింటా వెలుగుల పండుగ
- చెడుపై మంచి విజయానికి సంకేతం
- పటాకుల మోతతో మోగనున్న వీధులు
- ధనత్రయోదశి, లక్ష్మీపూజకు ప్రత్యేకం
- కొనుగోళ్లతో మార్కెట్లలో సందడి
- బహురూపాల్లో ప్రమిదల లభ్యం
- జోరుగా పటాకుల విక్రయాలు
- ఉమ్మడి జిల్లాలో పెరిగిన ధరలు

6 & 7


కొత్తకోటలో పటాకులు కొనుగోలు చేస్తున్న యువకులు

- హ్యాట్రిక్ కోసం హ్యాపీగా బీఆర్ఎస్ అభ్యర్థులు
- పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు, పేట, మక్తల్, అచ్చంపేటలో గెలుపు దిశగా..
- 2014, 2018 ఎన్నికల్లోనూ విజయఢంకా
- ఈసారి విజయం కోసం వ్యూహరచన
- విపక్షాలకు పరీక్షగా మారిన ఏడు సెగ్మెంట్లు
- కారు స్పీడుకు చేతులెత్తేసిన కాంగ్రెస్, కమలం




కారు టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్నది. స్పీడును అందుకోలేక ప్రతిపక్షాలు డీలా పడ్డాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ దూకుడు కొనసాగుతున్నది. మరోసారి అన్ని స్థానాల్లో గెలిచి క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఏడు సెగ్మెంట్లలోని అభ్యర్థులు ముచ్చటగా మూడోసారి విజయం దిశగా దూసుకెళ్తున్నారు. 2014, 2018లో వరుసగా విజయం సాధించిన పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు,నారాయణపేట, మక్తల్, అచ్చంపేటలో ఈసారి గెలుపు నల్లేరుమీద నడకే అన్న సమీకరణలు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నది. అయితే ఇక్కడి రేస్‌గుర్రాల హ్యాట్రిక్‌ను ఎలాగైనా ఆపాలని ప్రతిపక్షాలు ఎత్తులు వేస్తున్నా.. గులాబీ పార్టీ వ్యూహరచనతో ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నది. దీంతో కాంగ్రెస్, బీజేపీకి పరీక్షగా మారాయి. ఇప్పటికే కాంగ్రెస్ బరిలో ఉన్న ఈ స్థానాల్లో అసమ్మతి భగ్గుమంటున్నది. టికెట్లు రాకపోవడంతో తీవ్ర అసహనంతో పలువురు బీఆర్ఎస్ గూటికి చేరారు. ప్రచారంలో కారు దూసుకెళ్తుండడంతో వార్‌వన్‌సైడే అన్నట్లు సమీకరణలు మారాయి.

- మహబూబ్‌నగర్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# ఔర్ ఏక్ ధక్కా.. హ్యాట్రిక్ పక్కా

ఉమ్మడి జిల్లాలో కారు టాప్‌గేరు

# ఉమ్మడి పాలనలో గోసపడ్డాం..

వివరాలు 12లో..

ఉమ్మడి పాలనలో ఎంతో గోసపడ్డామని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో, రూరల్ మండలంలో మంత్రి శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో ప్రగతి పరుగులు పెడుతున్నదన్నారు. ఎందుకు ఓటేయాలనే విషయంపై గ్రామాల్లోకి ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు. 11 సార్లు అధికారం కట్టబెడితే ఏం చేశారని ప్రశ్నించాలన్నారు. అనంతరం భజరంగ్‌దళ్ సభ్యులు, ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు 500 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

- పాలమూరు/మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 11

- స్వరాష్ట్రంలో పరుగులు పెడుతున్న ప్రగతి
- స్వపరిపాలనతో తండాల్లో ఊహించనంత అభివృద్ధి
- ఎందుకు ఓటేయాలో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్, రూరల్ మండలాల్లో ప్రచారం


బండ్లగేరిలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


